క్లుప్తంగా

ప్రమాద బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న దామోదర రాజనర్సింహా

రాయికోడ్(అందోల్): సింగితం గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్‌కు పార్టీ నుంచి సభ్యత్వం కలిగి ఉండటంతో కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల రాజీవ్ గాంధీ ప్రమాద బీమా పథకం చెక్కును శుక్రవారం మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా అందజేశారు. కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య, మండల అధ్యక్షుడు బి.నర్సింలు, యూత్ మండల అధ్యక్షుడు ఏ.ప్రభాకర్, రాయికోడ్ సర్పంచ్ కేధారినాథ్ పాటిల్, మాజీ సర్పంచ్ అంబన్న, మొగులప్ప, నాగిశెట్టి, మూస పటేల్, రఫిక్ మియా, ప్రశాంత్, రాహుల్, అనిల్, మోహన్, తదితరులు ఉన్నారు.

టీబీ రహిత గ్రామాలుగా మారుద్దాం

సంగారెడ్డి టౌన్: జిల్లాలోని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా చేయాలని జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్.ఎల్లయ్య పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం వివిధ గ్రామల కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో టీబీ అవగాహన నిర్వహించాలన్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు కార్యదర్శులకు శిక్షణ తరగతులను జిల్లా టీబీ నివారణ విభాగం మరియు 'టీబీ అలర్ట్ ఇండియా బ్రేకింగ్ ద బారియర్స్' నిర్వహిస్తామన్నారు. డాక్టర్.రాజేశ్వరి టీబీ పట్ల చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలియజేశారు. 'బ్రేకింగ్ ద బారియర్స్' ప్రాజెక్టు లీడ్ పి.పురుషోత్తం టీబీ రహిత గ్రామాలుగా చేయటానికి తాము చేపట్టిన కార్యక్రమాల గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఆఫీసర్ వి.సురేష్ మోహన్, డీఆర్.డీఓ సిహెచ్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డీసీసీబీ మాజీ అధ్యక్షుడి పరామర్శ



మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న జైపాల్‌రెడ్డి

న్యాల్‌కల్(జహీరాబాద్): చాల్కి గ్రామ మాజీ సర్పంచ్ అంజమ్మ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డీసీసీబీ మాజీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి మృతురాలు కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పాండురంగారెడ్డి, అప్సర్ దిల్‌ధార్, శంకర్, రాజు, సాయి కుమార్, రాజు నాయక్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

కంటి వెలుగుతో అంధత్వం దూరం



ప్రారంభిస్తున్న కౌన్సిలర్ ప్రవీణ సంతోష్

జోగిపేట (అందోల్): అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అందోల్-జోగిపేట మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ ప్రవీణ సంతోష్ సూచించారు. శుక్రవారం వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, చేనేత సంఘం మాజీ చైర్మన్ పడిగే సత్యం, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రారంలో ఉచిత పశువైద్యశిబిరం



దూడకు మందు వేస్తున్న రాములు

నారాయణఖేడ్: రుద్రారంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పశువులకు సంజీవన్‌రావుపేట్ పశువైద్యాధికారి డా.నేతాజీ అవసరమైన మందులు, టీకాలు ఉచితంగా ఇచ్చారు. రైతులు, పశుపోషకులకు పలు సలహాలు, సూచనలిచ్చారు. ఖేడ్ పాలశీతలీకరణ మేనేజర్ రాములు, సర్పంచ్ సువర్ణ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ బ్రహ్మోత్సవాలు

తరలివచ్చిన భక్తులు





అంకురార్పణ పూజలో పాల్గొన్న భక్తులు

జహీరాబాద్ టౌన్: పస్తాపూర్ మహీంద్ర కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 14 వరకు బ్రహ్మోత్సవలు కొనసాగనున్నాయి. మొదటి రోజు స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 11న రాయబారం(ఎదుర్కోళ్లు), 12న స్వామి వారి కల్యాణం, 13న స్వామి వారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు, 14న పూర్ణహుతి, చక్రస్నానం, ద్వాదశ ప్రదక్షిణలు తదితర కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్యదర్శి రాజేష్, జీఎస్.నాయుడు, పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్



క్రీడలు ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్

జోగిపేట(అందోల్): క్రీడల్లో గెలుపోటములు సహజమని జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అందోల్ తాలుక స్థాయి కబడ్డీ పోటీలు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి విజయాలు సాధించాలన్నారు. టి. రామకృష్ణ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, అందోల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, పీఈటీపీటీ శ్రీనివాస్, కనకరాజు, యాదయ్య, ఆర్గనైజింగ్ సభ్యులు తరుణ్ రాజ్, వినయ్, మల్లేశం, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడులు



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

హత్నూర(సంగారెడ్డి): సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చని జోగిపేట వ్యవసాయ శాఖ ఏడీఏ అరుణ అన్నారు. శుక్రవారం హత్నూర మండలం సిరిపురం గ్రామం లోని రైతు చిలిపిచెట్టి మొగులయ్య పొలంలో పీఎస్‌బీ డెమోను వైశాలి శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ అరుణ మాట్లాడుతూ ముఖ్యంగా పీఎస్‌బీ (భాస్వరన్ని కరిగించే బాక్టీరియా)ని మగ్గిన పశువుల పేడ ఎరువులో కలిపి ఈ మిశ్రమాన్ని 48 గంటలు నీడ ప్రాంతంలో ఉంచి దానిలోపల తేమ ఉండేలా చూసుకోవాలి. 2 రోజుల తర్వాత ఈ పశువుల పేడ ఎరువును పొలంలో చల్లుకున్నట్లయితే భూమి లోపల అలభ్య స్థితి లో ఉన్న భాస్వరం లభ్య స్థితిలోనికి వస్తుందన్నారు. దీనివలన భూమి లోపల లఘు పునరుత్పత్తి అవుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో స్రవంతి రైతులు సాయిలు, లక్ష్మణ్ మొగులయ్య, పోచయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంగ్రాం మహరాజ్

నారాయణఖేడ్: 14, 15తేదీల్లో నిర్వహించనున్న సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల కరపత్రాలను శుక్రవారం ఉత్సవకమిటీ కొండాపూర్ హనుమాన్ ఆశ్రమంలో ఆవిష్కరించారు. ఉత్సవాల్లో భాగంగా 14న ఖేడ్‌లో భారీ ఎత్తున ర్యాలీ, ఉత్సవాలు, 15న పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఆశ్రమ పీఠాధిపతి, అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహరాజ్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రమేష్ చౌహాన్, ఉత్సవమిటీ, గిరిజన ఉద్యోగుల సంఘం బాధ్యులు రాంచందర్‌నాయక్, నెహ్రూనాయక్, రాజునాయక్, పోమ్యానాయక్, జీవన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టతకు పాటుపడాలి



మాట్లాడుతున్న జయశ్రీ

జహీరాబాద్: బీజేపీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని జిల్లా ఇన్‌చార్జ్ జయశ్రీ అన్నారు. శుక్రవారం సత్వార్ గ్రామంలో 'ప్రజాగోస బీజేపీ బరోసా' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. దీంతో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కె.జనార్ధన్‌రెడ్డి, పి.సుధీర్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న పీఠాధిపతి, నాయకులు

విగ్రహ ఆవిష్కరణ

ఝరాసంగం(జహీరాబాద్): వీరశైవ జగద్గురువు రేణుక చార్య మహా స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆవిష్కరణ మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు వైదిక సంస్కార క్రియలు, విగ్రహ శుద్ధి వివిధ ఆవాసాల ప్రక్రియకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధన సిరి ఆశ్రమ పీఠాధిపతి 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్, కమిటీ అధ్యక్షుడు రుద్రయ్య స్వామి, కమిటీ సభ్యులు మల్లయ్య స్వామి, సంగయ్య స్వామి, బసయ్య స్వామి, నాగేందర్, నాగయ్య స్వామి, సుభాష్, రాచయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ముగిసిన ఉర్సు

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్ గ్రామ శివారులో ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దర్గాను దర్శించుకున్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో దర్గా సందడిగా మారింది.

◆ ప్రత్యేక బస్సులు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి ఆర్టీసీ పరిధిలో ఎమ్మెన్నార్ మీదుగా బీవీఆర్ఐటీ నర్సాపూర్ కు ప్రత్యేకంగా రెండు బస్సులను ఏర్పాటు చేస్తున్నామని డిపో మేనేజర్ ఉపేందర్ తెలిపారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఉదయం 8 గంటల సమయంలో ప్రత్యేకంగా బస్సులను నడపనున్నామని తెలిపారు.

◆ రామాలయంలో పూజలు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీ రామాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక పూజలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ దంపతులను ఘనంగా సన్మానించారు.

స్వయం పరిపాలన దినోత్సవం



కేంబ్రిడ్జి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): జోగిపేటలోని కేంబ్రిడ్జి పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా ఆనాజ్, జిల్లా కలెక్టర్‌గా శైలజ, జెడ్పీ చైర్మన్‌గా నిక్కత్, డీఈవోగా శాన్విత, ఆర్‌జేడీగా అఫ్రోజ్, ఎంఈవోగా హరిక, ప్రిన్సిపాల్‌గా నిహారిక, డిప్యూటీ కలెక్టర్‌గా వేదశ్రీ, పాఠశాల కరెస్పాండెంట్‌గా వైష్ణవి, డైరెక్టర్‌గా శిరీష, ఉపాధ్యాయులుగా కీర్తన, శ్రీచరణ, వీర సాయి, అక్షయ్, వేదశ్రీ, హరిప్రియ, వర్షిణి, శరణ్య, కీర్తనలు ఆయా పాత్రలను చక్కగా పోషించి, చక్కటి ప్రతిభను కనబరిచారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, కరస్పాండెడ్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు భవాని, రేఖాలు ప్రత్యేకంగా అభినందించారు.

ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. సర్పంచ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు



వైద్య శిబిరాన్ని సందర్శిస్తున్న కమిషనర్

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కంటి వైద్య పరీక్షల తీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించటంతో పాటు అవసరమైన వారికి కళ్ల అద్దాలను పంపిణీ చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఆక్రమణల తొలగింపునకు నోటీసులు



నోటీసు అందజేస్తున్న శ్రీనివాస్

నారాయణఖేడ్: భవానీకాలనీలో మురుగుకాలువ పైన ఆక్రమణలను తొలగించాలని సంబంధితులకు శుక్రవారం మున్సిపల్ శానిటరీ అధికారి శ్రీనివాస్ నోటీసులు జారీచేశారు. మురుగుకాలువలపై అక్రమంగా కట్టడాలు నిర్మిస్తే మురుగు నీరు వీధుల్లోకి ప్రవహించడంతోపాటు రోడ్లు చిన్నవిగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.వారంరోజుల్లోపు ఆక్రమణలను తొలగించుకోవాలని నోటీసుల్లో వారు పేర్కొన్నారు. లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎల్‌ఓసీ అందజేత

చిన్నశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన పోచయ్యకు వైద్య ఖర్చుల కోసం రూ.95 వేల ఎల్‌ఓసీని సర్పంచ్ మంచాల లక్ష్మణ్ గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందించారు.

పాఠశాలను సందర్శించిన ఎఫ్ఎల్ఎన్ టీం



పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న ఎఫ్ఎల్ఎన్ బృందం

నారాయణఖేడ్: రుద్రారం ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్ఎల్ఎన్) టీం సందర్శించింది. ఎఫ్ఎల్ఎన్ అమలుతీరు, లెసన్‌ప్లాన్, ఉపాధ్యాయుల బోధన తీరు, బోధనాభ్యాసన సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు. మన ఊరు.. మనబడిలో భాగంగా కొనసాగుతున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. టీంలో జిల్లా మానిటరింగ్ అధికారిణి అనురాధ, రీసోర్స్‌పర్సన్ రమణి విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, కనీస సామర్థ్యాల సాధనను పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు జగదీశ్వర్, గోవింద్, సుకుమార్, శివాజీలకు సూచించారు.

అన్ని వర్గాలకు సముచిత గౌరవం



బండ ప్రకాష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నీలం మధు

పటాన్‌చెరు టౌన్: అన్ని వర్గాలకు సముచిత గౌరవం సీఎం కేసీఆర్ కల్పిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ పేరును ఖరారు చేయడంపై నీలం మధు సంతోషం వ్యక్తం చేశారు. బండ ప్రకాశ్ ను శుక్రవారం నీలం మధు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లకు సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. చేపల పెంపకం కోసం ఉచితంగా చేపపిల్లలను ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. బండ ప్రకాశ్ ను డిప్యూటీ చైర్మన్ చేయడం ద్వారా మరోసారి సీఎం కేసీఆర్ ముదిరాజ్ లపై ప్రేమాభిమానాలను చాటుకున్నారని మధు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, నారాబోయినశ్రీనివాస్, సుధాకర్, సురేష్, సతీష్, కుమార్, విష్ణువర్ధన్, శ్రీనివాస్, రాజ్ కుమార్, మనిదీప్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జనకు అడ్డుకట్ట వేద్దాం



ఉస్మాన్ నగర్‌లో విద్యార్థుల ర్యాలీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బహిరంగ మలమూత్ర విసర్జనను అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మరుగుదొడ్డి వాడటంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్యంపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు మరుగుదొడ్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించామన్నారు. మరుగుదొడ్లు వాడడం వలన పర్యావరణంలోకి క్రిములు రాకుండా నిరోధించడంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు

గీతంలో ముగిసిన కార్యశాల



విద్యార్థులతో మాట్లాడుతున్న అంజనా

పటాన్‌చెరు టౌన్: ఆర్ ప్రోగామింగ్‌ను ఉపయోగించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టును శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రదర్శించారు. గీతం కెరీర్ గైడెన్స్ కేంద్రంలోని యోగ్యతాభివృద్ధి విభాగం ఆర్ ప్రోగ్రామింగ్ అండ్ పైథాన్‌పై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి షిషన్ ల్యాబ్స్ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అంజనా నారాయణ పాల్గొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సీఎస్ఈ) విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యశాలలో విద్యార్థులు తమ అకడమిక్ ప్రాజెక్టుల కోసం వెబ్ అప్లికేషన్ డ్యాష్ బోర్డులు, ఆర్, పైనీ, బీఎస్ 4 డ్యాష్ ప్యాకేజీలను ఉపయోగించి సోషల్ మీడియా పేజీని అభివృద్ధి చేశారు. అంజనా మార్గదర్శనంలో విద్యార్థులు వెబ్ అప్లికేషన్లను అభివృద్ధి చేయడం, వెబ్‌సైట్ నిర్వహణకు, ప్రాజెక్టు వర్క్‌లు చేయడంపై అవగాహన పెంచుకున్నారు. ఇంటర్వ్యూల సమయంలో ఈ అనుభవం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతారామయ్య, కెరీర్ గైడెన్స్ కేంద్రం సంచాలకుడు డాక్టర్ వేణుకుమార్ నాతి, యోగ్యతాభివృద్ధి సంచాలకురాలు డాక్టర్ రోజీనా మాథ్యూ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): అసెంబ్లీ సమావేశాల్లో సెర్పు ఉద్యోగులకు సీఎం కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం వేతనానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం అందోలు మండల సమాఖ్య కార్యాలయ ఆవరణలో కేసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అందోలు ఏపీఎం మాణిక్యం, పుల్కల్ ఏపీఎం, సీసీలు ఈశ్వరయ్య, మల్లేశం, జనార్ధన్, విఠల్, సావిత్రి తదితులు పాల్గొన్నారు.

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని

ఎంపీడీఓ సుజాత



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఝరాసంగం(జహీరాబాద్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పిస్తామని ఎంపీడీఓ సుజాత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిడెకన్నె గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, ఉపాధి పనులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ కార్డు కలిగి ఉండి పని కల్పించకపోతే అధికారులపై ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతి కార్యదర్శి శివశంకర్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీజేపీ మహిళా మోర్చా ఇన్‌చార్జి గీతా మూర్తి



మాట్లాడుతున్న గీతామూర్తి

జోగిపేట(అందోల్): రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ ఇన్‌చార్జి గీతా మూర్తి సూచించారు. శుక్రవారం జోగిపేటలోని శక్తి కేంద్రంలో జరిగిన బీజేపీ కార్నర్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్‌కి ప్రత్యామ్నాయం బీజేపీనని, రాబోవు రోజుల్లో అధికారంలోకి వచ్చేది కూడా బీజేపీయేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగన్నాథం, కొత్త శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సాయి, ప్రధాన కార్యదర్శి సుమన్, ఓబీసీ మోర్చా ఎక్సక్యూట్ చంద్రశేఖర్ మహిళా మోర్చా మీనా, పావని పాల్గొన్నారు.

కార్మికులందరికీ ఉపాధి కల్పించాలి

హత్నూర(సంగారెడ్డి): గుండ్ల మాచునూర్ గ్రామ శివారులో గల అరబిందో ఫార్మా యూనిట్ 9 పరిశ్రమ ఎదుట హమాలీ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా పని కోసం తిరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని పరిశ్రమ ప్రతినిధిని నిలదీశారు. గుర్తింపు పొందినా హమాలి కార్మిక సంఘం కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం బాధాకరమన్నారు. విషయం తెలుసుకున్న హత్నూర ఎస్సై లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో ఫోన్లో మాట్లాడుతూ నచ్చచెప్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు సభ్యులు బాలరాజ్, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం నాయకులు శశిధర్ రెడ్డి, అశోక్, ముత్యాలు, ఆంజనేయులు, హమాలి కార్మిక సంఘం నాయకులు జంగయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.